క్లుప్తంగా

వ్యవసాయ విస్తరణాధికారిగా రాజశేఖర్

ఎచ్చెర్ల క్యాంపస్: రణస్థలం వ్యవసాయ విస్తరణ అధికారిగా ఎండ రాజశేఖర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎచ్చెర్ల మండలం కొంగరాం సచివాలయ సహాయకుడిగా పనిచేస్తున్న ఈయనకు పదోన్నతి లభించింది.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు


పీఎన్‌కాలనీలో సత్యనారాయణ వ్రతాలు

శ్రీకాకుళం కల్చరల్: పీఎన్ కాలనీలోని సిద్ధి బుద్ధి సహిత వరసిద్ధి పంచాయతన దేవాలయంలో మంగళవారం ఏకాదశిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పి.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. బలగ హరేరామ మందిరంలోనూ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అర్చకులు చెరువు నారాయణరావు, భక్త దంపతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్ వితరణ


వస్తువులు అందజేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ గ్రామంలోని మహదన్ అగ్రిటెక్ (స్మార్ట్ కెం టెక్నాలజీ) పరిశ్రమ యాజమాన్యం మంగళవారం పొన్నాడ, కొంగరాం, తోటపాలెం పరిధిలోని 11 అంగన్‌వాడీ కేంద్రాలకు ఫర్నిచర్ విరాళంగా అందజేసింది. బీరువా, టేబుల్, మూడు కుర్చీలు, రెండు టేబుళ్లు, సీలింగ్ ఫ్యాన్‌లు అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధి ఎన్ని రాజేశ్వరరావు, సర్పంచ్ నేతింటి యమున పాల్గొపాల్గొన్నారు.

29న నీలమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పెద్దబరాటం వీధిలో నీలమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవం ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బరాటం సాయిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులంతా అమ్మవారికి ముడుపులు సమర్పించాలని కోరారు.

గోశాలకు శంకుస్థాపన

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని బాలత్రిపుర కాల భైరవ పీఠం దేవాలయంలో గోశాల నిర్మాణానికి ఆధ్యాత్మిక వేత్త సామవేదం షణ్ముఖశర్మ మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ, ఉపనిషన్మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, భక్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోవాలి


మాట్లాడుతున్న మీసాల వెంకటరమణ

జి.సిగడాం: బాల్య వివాహాలను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ అన్నారు. మంగళవారం జి.సిగడాం మోడల్ స్కూల్లో బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యూల్ లెంక, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ ఐ.జనార్దనరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, కార్యకర్తలు మహదాస్యం రాధ, సువ్వాడ రమాదేవి, శిల్లా భారతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వక్తృత్వ పోటీల విజేత హేమ


హేమను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రణస్థలం: జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ జిల్లా స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించింది. ఇందులో అంకపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సన్యాన హేమ తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని హెచ్ఎం జయదేవి, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

విజయ్‌కు అభినందనలు


కేక్ కట్‌చేసిన జిల్లా క్రికెట్ సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జిల్లాకు చెందిన స్టార్ ఆల్‌రౌండర్ త్రిపురాన విజయ్ ఐపీఎల్‌కు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా క్రికెట్ సంఘం నేతలు మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలోని క్రికెట్ నెట్స్ వద్ద అభినందన సభ ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి విజయ్‌కు అభినందనలు తెలిపారు.

'గడప గడప' బిల్లులు..
తప్పని ఎదురుచూపులు


చిలకపాలెంలో నిర్మించిన సిమ్మెంట్ రోడ్డు


ఎచ్చెర్లలో నిర్మించిన సీసీ రోడ్డు

- తీవ్ర జాప్యం చేస్తున్న కూటమి సర్కారు
- రాజకీయ జోక్యమే కారణం?
- హైకోర్టును ఆశ్రయిస్తున్న కాంట్రాక్టర్లు

ఎచ్చెర్ల క్యాంపస్:

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించడంలో ప్రస్తుత కూటమి సర్కారు తీవ్ర జాప్యం చేస్తోంది. దీంతో సంబంధిత కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. చేసేది లేక చాలామంది హైకోర్టును ఆశ్రయిస్తున్నారు.

రాజకీయాలతోనే జాప్యం?

గత ప్రభుత్వ హయాంలో గడప గడపకు మన ప్రభుత్వం పనులను చాలామంది కాంట్రాక్టర్లు అప్పులు చేసి నిర్మాణాలు చేపట్టారు. ప్రధానంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. అయితే ఎక్కువగా వైఎస్సార్ సీపీ సానుభూతిపరులైన కాంట్రాక్టర్లు ఈ పనులు చేయటం వల్ల ప్రస్తుతం బిల్లులు చెల్లింపులో జాప్యం జరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఎచ్చెర్ల నియోజకవర్గంలోనే 100 గ్రామ సచివాలయాల పరిధిలో పనులు పూర్తి చేసిన వారు బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టర్లు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.

మండలం	మంజూరైన పనులు	అంచనా	చేసిన పనులు	అంచనా	చెల్లించిన బిల్లులు
ఎచ్చెర్ల	90	రూ.3.55 కోట్లు	48	రూ.1.04 కోట్లు	రూ.8 లక్షలు
లావేరు	77	రూ.2.18 కోట్లు	26	రూ.63 లక్షలు	రూ.27 లక్షలు
రణస్థలం	110	రూ.3.19 కోట్లు	13	రూ.35 లక్షలు	రూ.11 లక్షలు
జి.సిగడాం	92	రూ.2.06 కోట్లు	16	రూ.41 లక్షలు	చెల్లించలేదు

బిల్లులు చెల్లించాలి..



గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి. ఈ పనులు గ్రామాల ప్రగతికి ఎంతగానో దోహదపడ్డాయి. ప్రభుత్వం మారటంతో బిల్లులు చెల్లింపులో జాప్యం సరికాదు. పనులు పరిశీలించి బిల్లులు చెల్లించేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.
– గొర్లె కిరణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే, ఎచ్చెర్ల

హైకోర్టు దృష్టికి..



పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లుల చెల్లింపు జరగడం లేదు. దీంతో హైకోర్టులో కొన్ని గ్రామాల నుంచి కేసులు వేశాం. ఎచ్చెర్లకు సంబంధించి పలు పంచాయతీలకు కేసుల్లో నెల రోజులు గడువు ఇస్తూ హైకోర్టు ఉత్తర్వులు సైతం జారీ చేసింది. బిల్లులు చెల్లించే వరకు న్యాయస్థానంలో పోరాడతాం.
– మొదలవలస చిరంజీవి, ఎంపీపీ, హైకోర్టు న్యాయవాది

పరిశీలనలో ఉంది..

బిల్లుల చెల్లింపు ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. కొన్ని బిల్లులు చెల్లింపు జరిగింది. బిల్లులు క్రమపద్ధతిలో చెల్లింపునకు అవకాశం ఉంది.
– సూర్యచంద్రరావు, ఇంజినీరింగ్ అధికారి

లక్షలు వ్యయం.. అంతా నిరుపయోగం



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బయోమెట్రిక్ యంత్రాలు ఏర్పాటు చేశారు .ఈవిధానం సక్రమంగా అమలుకాక పోవటం, స్మార్ట్ ఫోన్లు, ఆండ్రాయిడ్ ఫోన్లలో యాప్‌లు ఆధారంగా అమలు చేయటంతో బయోమెట్రిక్ యంత్రాలు వృథాగా మారాయి.
– ఎచ్చెర్ల క్యాంపస్

ప్రతిభకు పురస్కారాలు



ఉమెన్ ఇన్ ఏవియేషన్ ఇండియా సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి వ్యాస రచన పోటీల్లో శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన పి.అనిత, పి.నాగమణి, జి.గంగోత్రి, వై.జోత్స్న, వై.అఖిల విజేతలుగా నిలిచిన పురస్కారాలు అందుకున్నారు. వీరిని ప్రిన్సిపాల్ సూర్యచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, ఆకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, లబ్బ కృష్ణారావు మంగళవారం అభినందించారు. – శ్రీకాకుళం న్యూకాలనీ

రామ నామస్మరణతో ఆత్మానందం


మాట్లాడుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

గార: రామ నామ స్మరణతో ఆత్మానందం కలుగుతుందని గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెలగపూడి ప్రకాశరావు, ఉపాధ్యక్షుడు పిన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జొన్నలపాడు కాలనీలోని రామమందిరం వద్ద సుమారు 10 భజన బృందాలచే భజనమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భజన, కీర్తనలను మహిళలు, చిన్నారులు నేర్చుకోవడం సంతోషకరమన్నారు. సంస్థ ద్వారా పలు గ్రామాల్లో భజనలు నేర్పించడంతో పాటు భగవద్గీత పారాయణాలు చేయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ భజన బృందంతో పాటు జొన్నలపాడు (వెలంపేట), శిమ్మపేట, రామచంద్రాపురం, రామకృష్ణాపురం, ఖాజీపేట, కళ్లేపల్లి, మండలవీధి (శ్రీకాకుళం) నుంచి సభ్యులు, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

సైబర్ మోసాలపై అప్రమత్తం

శ్రీకాకుళం అర్బన్: సైబర్ మోసాలు, నేరాలపై బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం టూ టౌన్ సీఐ ఈశ్వరరావు అన్నారు. శ్రీకాకుళంలోని ఓ హోటల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అబ్దుల్ హసిబ్ అమీర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మోసాలుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రీజనల్ ఆఫీసు చీఫ్ మేనేజర్లు శ్రీనివాసరావు, రామరాజు, గోపీనాథ్, పలాస శాఖ చీఫ్ మేనేజర్ సూర్యనారాయణ, మేనేజర్ హెచ్ఆర్ సాయి శ్రీ, స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ కేసీహెచ్ వెంకటరమణ, స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ రీజినల్ సెక్రెటరీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమాజఠలేశ్వరాలయంలో దీపారాధనలు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని నక్కవీధి ఉమాజఠలేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి దీపారాధన నిర్వహించారు. అర్చకులు అశ్వినికుమార్, మహేష్ ఆధ్వర్యంలో భక్తులు వివిధ ఆకృతుల్లో దీపాలను వెలిగించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

జి.సిగడాం: ఎమ్మెల్సీగా మరోసారి అవకాశమిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మరింతగా దృష్టి పెడతానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. మంగళవారం దేవరవలస, ఎందువ, బాతువ, డిఆర్‌వలస, జి.సిగడాం, సంతవురిటి, జి.సిగడాం పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా న్యాయ దినోత్సవం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

28న జర్నలిస్టు సంఘాల సమావేశం

శ్రీకాకుళం: జర్నలిస్టు నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్న నేపథ్యంలో ఈ నెల 28న ఉదయం పది గంటలకు శ్రీకాకుళం గరిమెళ్ల ప్రెస్ క్లబ్‌లో మీడియా సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యూనియన్ అధ్యక్షుడు జగదీష్, పలాస–కాశీబుగ్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడితో పాటు మరి కొందరుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అట్రాసిటీ సెక్షన్‌తో పాటు నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని జిల్లా, రాష్ట్ర నాయకత్వాలకు తెలియజేస్తామని తెలిపారు.

నేడు బాల్య వివాహ నిర్మూలన సదస్సు

శ్రీకాకుళం అర్బన్: బాల్య వివాహాల నిర్మూలనలో భాగంగా కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో బుధవారం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమం, సాధికారత అధికారిణి బి.శాంతిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేటకు చెందిన బుచ్చ రమణమ్మతో కేంద్ర మంత్రి వర్చువల్‌గా మాట్లాడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ సెంటర్‌లో జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రమణమ్మకు 14 ఏళ్లకే వివాహం నిశ్చయించడం, అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వివాహంను రద్దు చేయించడం, ఆ బాలిక బి.టెక్ చదివి సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బోడెమ్మకోవెల వద్ద జీవేశ్వరాలయంలో శివపంచాయతన సహిత రుద్రయాగ పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు రంగాభట్ల శ్రీను, అనిల్‌శర్మ, కె.శ్రీను పర్యవేక్షణలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి సంప్రదాయంగా కల్యాణం జరిపించారు. చండీ హోమం, మహా సౌర వాస్తు యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్రమండల మూలమంత్ర హవనం, మండప పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుర్రా వెంకటరావు, తాళాడ రవీంద్ర, బస్వా రవి, యాగాటి ప్రసాద్, చిత్రడ గాంధీ, బబ్బాది లక్ష్మణరావు, రాయితి చంద్రశేఖర్, గణగళ్ల కొర్లయ్య, శిల్లా శ్రీరామమూర్తి, తంగుడు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిత్యుని కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి కల్యాణ సేవ మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉషా పద్మిని ఛాయా దేవేరులతో సూర్యనారాయణ కల్యాణమూర్తులను అనివెట్టి మండపంలో కొలువుదీర్చి ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. రూ.500 చెల్లించిన భక్త దంపతులకు ఆలయం తరఫున శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వై.భద్రాజీ, అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆయుర్వేదం



శ్రీకాకుళం: ఈ నెల 26 నుంచి డిసెంబర్ 25 వరకు 'దేశ్ కా ప్రకృతి పరీక్షణ్ అభియాన్' పేరిట ఇంటింటికీ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను ఆయుష్ శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయుష్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.జగదీష్, వైస్ కో ఆర్డినేటర్ డాక్టర్ వి.సీతామహాలక్ష్మి తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం ఏడురోడ్ల జంక్షన్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉత్తం రాజు, యోగా ఆర్గనైజేషన్లు శేఖరరావు, మంత్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

శ్రీకాకుళం అర్బన్: ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ అన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు.

రాజ్యాంగాన్ని గౌరవిద్దాం

ప్రపంచంలో భారత రాజ్యాంగం ఎంతో ఆదర్శవంతమైందని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు హాజరై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం విశిష్టతను, గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు.
– సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు


ఎచ్చెర్ల క్యాంపస్: లావేరు మండలం బయ్యన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవంలో విద్యార్థిని


శ్రీకాకుళం న్యూకాలనీ: శర్వాణి విద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవంలో అంధవరపు సూరిబాబు, రేఖ


శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్ కాలనీలోని ఎన్‌సీఎస్ స్కూల్‌లో మాట్లాడుతున్న బి.మల్లేశ్వరరావు, పి.శ్రీకాంత్


ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీలో ర్యాలీలో పాల్గొన్న డైరెక్టర్ కె.వి.జి.డి.బాలాజీ


ఎచ్చెర్ల క్యాంపస్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న శ్రీశివానీ విద్యార్థులు


శ్రీకాకుళం రూరల్: తహశీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న అధికారులు, సిబ్బంది


శ్రీకాకుళం:రిమ్స్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ షకీలా, డాక్టర్లు


జి.సిగడాం: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ఎచ్చెర్ల: అదపాక పాఠశాలలో వేషధారణలో విద్యార్థులు


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): దళిత మహాసభ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


రణస్థలం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


శ్రీకాకుళం న్యూకాలనీ:జీసీ కొయ్యాం కళాశాలలో విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపాల్ కీర్తి తవిటినాయుడు, ధర్మారావు తదితరులు


శ్రీకాకుళం న్యూకాలనీ:హయాతీనగరం బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి, టీచర్లు


శ్రీకాకుళం న్యూకాలనీ: విశాఖ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ మధుసూదన్


ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ప్రతిజ్ఞలో పాల్గొన్న వీసీ రజని


శ్రీకాకుళం పాతబస్టాండ్: అంబే డ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న న్యాయవాదులు


శ్రీకాకుళం: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు, రాజ్యాంగ హక్కుల రక్షణ వేదిక సభ్యులు


శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్రం గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు


శ్రీకాకుళం అర్బన్: ఇందిరావిజ్ఞానభవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు